విద్యుత్ స్తంభానికి మరమ్మతులు

నమస్తే తెలంగాణ ఎఫెక్ట్

స్తంభాన్ని సరిచేయిస్తున్న ఏఈ సత్యనారాయణగౌడ్

ఎల్లారెడ్డి రూరల్, సెప్టెంబర్ 9 : పట్టణంలోని రెండో వార్డులో ఉన్న విద్యుత్ స్తంభానికి అధికారులు మరమ్మతులు చేయించారు. 'విద్యుత్ స్తంభాలను మార్చండి సారూ..!' అనే శీర్షికన 'నమస్తే తెలంగాణ'లో సోమవారం కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన విద్యుత్ శాఖ అధికారి ఏఈ సత్యనారాయణగౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలోని రెండో వార్డు లైబ్రరీ వెనుక ఉన్న కాలనీలో వంగిపోయిన విద్యుత్ స్తంభాన్ని సరిచేశారు. విద్యుత్ శాఖ అధికారులు, నమస్తే యాజమాన్యానికి వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

13న జిల్లా స్థాయి జూనియర్స్ అథ్లెటిక్స్ సెలక్షన్స్

కామారెడ్డి, సెప్టెంబర్ 9 : కామారెడ్డి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి జూనియర్స్ అథ్లెటిక్స్ సెలక్షన్స్ ఈ నెల 13వ తేదీ జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో ఉదయం 8 గంటలకు నిర్వహించనున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి జూనియర్స్ అండర్ 14, 16, 18, 20 ఏండ్ల బాలబాలికలకు వివిధ అంశాల్లో రన్స్, త్రోస్, జంప్స్ (60, 100, 200, 400, 800, 1500, లాంగ్ జంప్, హై జంప్, షాట్ పుట్, డిస్కస్ త్రో, జావలిన్)లో ఎంపికలు ఉంటాయని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనేవారు బర్త్ సర్టిఫికెట్, ఎస్సెస్సీ మెమో జిరాక్స్‌తో హాజరు కావాలని సూచించారు.

విద్యార్థినులకు అండగా షీ టీం

అవగాహన కల్పిస్తున్న షీ టీం సభ్యులు

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 9 : విద్యార్థినులు, మహిళలకు అండగా షీ టీంలు పని చేస్తాయని, అవసరమైనప్పుడు వెంటనే షీ టీంకు ఫోన్ చేయాలని షీ టీం సభ్యులు అన్నారు. ఎల్లారెడ్డిలోని వెనక బడిన తరగతుల కళాశాల వసతి గృహంలో సోమవారం కార్యక్రమం ఏర్పాటు చేశారు. అత్యవసర సమయాల్లో 8712686094, 100, 1930, 108, 181కు ఫోన్ చేయాలని వారు వివరించారు. వెనుకబడిన తరగతుల వసతీ గృహం అధ్యాపకులు, సిబ్బంది, పలువురు పోలీసులు పాల్గొన్నారు.

కాళోజీ అడుగుజాడల్లో పయనించాలి

- కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్
- జిల్లా వ్యాప్తంగా కాళోజీ జయంతి వేడుకలు
- పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కామారెడ్డి/బాన్సువాడ/మద్నూర్/ఎల్లారెడ్డి/నస్రుల్లాబాద్/రాజంపేట/బిచ్కుంద/కామారెడ్డి రూరల్, సెప్టెంబర్ 9 : జిల్లా కేంద్రంతోపాటు మండల కేంద్రాలు, గ్రామాల్లో కాళోజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందూప్రియ కాళోజీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ప్రతిధ్వనిని ఆయన కవిత్వం ద్వారా వినిపించారని గుర్తుచేసుకున్నారు. ఆయన అడుగుజాడల్లో పయనించాలని సూచించారు. కాళోజీ జయంతి రోజున తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం ఆయనకు ఇచ్చిన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సీపీవో రాజారాం, డీవైఎస్‌వో జగన్నాథం, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. బాన్సువాడలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో కాళోజీ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆసద్ ఫరూక్, ఎన్ఎస్ఎస్ ప్రోగాం అధికారులు గంగాధర్, రమ్యశ్రీ, అధ్యాపకులు శ్రీనివాస్, పద్మ తదితరులు ఉన్నారు. మద్నూర్‌లోని తహసీల్ కార్యాలయం, జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ ముజీబ్, మండల విద్యాధికారి రాములు, ప్రధానోపాధ్యాయులు నాగనాథ్, గిర్దావార్ శంకర్ తదితరులు ఉన్నారు. ఎల్లారెడ్డిలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో కాళోజీ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్, ఎంపీవో ప్రకాశ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. నస్రుల్లాబాద్‌లోని సమీకృత మండల కార్యాలయ భవన సముదాయంలో తహసీల్దార్ ప్రవీణ్, నెమ్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, బీర్కూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు కాళోజీ నారాయణ రావు జయంతిని నిర్వహించారు. రాజంపేటలోని కస్తూర్బా పాఠశాలలో కాళోజీ జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. బిచ్కుందలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అశోక్, మండలంలోని చిన్న దేవాడలో ఉన్న ఎంపీపీఎస్‌లో తెలంగాణ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయుడు నాగ్‌నాథ్ కాళోజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశం, రమేశ్‌బాబు, ఎంపీపీఎస్ ఉపాధ్యాయుడు వాసరే నాగ్‌నాథ్, అధ్యాపకులు, ఉపాధ్యాయు లు, విద్యార్థులు పాల్గొన్నారు. కామారెడ్డిలోని జడ్పీహెచ్ఎస్ గంజి పాఠశాలలో కామారెడ్డి రోటరీ ఆధ్వర్యంలో తెలంగాణ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్య క్షుడు రాజనర్సింహ రెడ్డి, క్లబ్ కోశాధికారి కృష్ణ, తెలుగు భాషా ఉపాధ్యాయులు రాజేందర్, శైలజ, ఉపాధ్యాలు పాల్గొన్నారు.

కామారెడ్డిలోని మున్సిపల్ కార్యాలయంలో కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, సిబ్బంది

బాన్సువాడలోని బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

మద్నూర్‌లోని జిల్లా పరిషత్ పాఠశాలలో..

ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో..

మోతెలో బలరామ జయంతి

మోతెలో బలరాముని చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న రైతులు

లింగంపేట/గాంధారి, సెప్టెంబర్ 9 : లింగంపేట మండలంలోని మోతె గ్రామంలో బలరామ జయంతిని భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. బలరామ జయంతి రోజున రైతు దినోత్సవాన్ని నిర్వహిస్తుంటారు. అనంతరం భారతీయ కిసాన్ సంఘ్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మోతె గ్రామ కమిటీ అధ్యక్షుడిగా దాసరి గంగారెడ్డి, ఉపాధ్యక్షుడిగా బానోత్ సరేందర్, ప్రధాన కార్యదర్శిగా వజీర్ రాజేశ్వర్‌రావు, కార్యవర్గ సభ్యులుగా రాజేందర్‌రావు, నర్సింహులు, జగన్నాథం, సాయిలు, రాములు, సంజీవులు, స్వామి, మక్బుల్‌పాషా, భూమయ్య, సాయిలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గాంధారి మండలంలోని మాధవపల్లి, గుడిమెట్, తిప్పారం, పొతంగల్ కలాన్ తదితర గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద బలరాముని జయంతిని పురస్కరించుకొని భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో రైతులు జెండాలను ఎగురవేశారు.

'రైతు నేస్తం'ను సద్వినియోగం చేసుకోవాలి

లింగంపేట, సెప్టెంబర్ 9 : మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన రైతులు రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి అనిల్ కుమార్ సూచించారు. వానకాలంలో రైతులు సాగు చేసే పంటల సస్యరక్షణ చర్యలు, చీడ పీడల నివారణ తదితర అంశాలపై శాస్త్రవేత్తలు మంగళవారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు ఆన్‌లైన్‌లో సలహాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ల్యాబ్‌ను తనిఖీ చేసిన మెడికల్ ఆఫీసర్

రికార్డులను పరిశీలిస్తున్న మెడికల్ ఆఫీసర్ సురేశ్

రామారెడ్డి, సెప్టెంబర్ 9 : మండల కేంద్రంలోని ల్యాబ్‌ను మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేశ్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ల్యాబ్‌కు రోగులు వస్తే వారిని ప్రభుత్వ దవాఖాకు పంపాలన్నారు. ఆయన వెంట దవాఖాన హెచ్ఈ సంజీవ్‌జార్జ్, శ్రీహరి, రాజు ఉన్నారు.

ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘ నూతన కార్యవర్గం

బీబీపేట్, సెప్టెంబర్ 9 : ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘ కామారెడ్డి జిల్లా నూతన కార్యవర్గాన్ని జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బంగారు మైసయ్య ఆధ్వర్యంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడిగా రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా గొర్రె ప్రభాకర్, గౌరవ అధ్యక్షుడిగా బాలరాజ్, జిల్లా కార్యదర్శిగా శ్రావణ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గంగాధర్, ఉపాధ్యక్షుడిగా శ్రావణ్‌కుమార్, జిల్లా కోశాధికారిగా హరిలాల్, కార్యదర్శిగా నర్సింహులు, జిల్లా ఉపాధ్యక్షుడిగా పరశురాములు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు రాజ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా ఆయా మండలాల బాధ్యులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి

విద్యార్థులకు వాటర్ బాటిళ్లు, ప్లేట్లు పంపిణీ చేస్తున్న ఎల్లారెడ్డి డీఎల్‌పీవో సురేందర్

లింగంపేట, సెప్టెంబర్ 9 : ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ఎల్లారెడ్డి డీఎల్‌పీవో సురేందర్ విద్యార్థులకు సూచించారు. మండలంలోని బాయంపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలను సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణం దెబ్బతింటుందన్నారు. ప్లాస్టిక్ వినియోగంతో కలిగే నష్టాలను ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా బాయంపల్లి గ్రామ యువజన సంఘం సభ్యులు అందించిన స్టీల్ వాటర్ బాటిళ్లు, ప్లేట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతి వీధిలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

కోర్పోల్ గ్రామంలో పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

లింగంపేట, సెప్టెంబర్ 9 : గ్రామంలోని ప్రతి వీధిలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఎంపీడీవో నరేశ్ సూచించారు. మండలంలోని కోర్పోల్ గ్రామాన్ని సోమవారం ఆయన సందర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడికి గాయాలు

పెద్ద కొడప్‌గల్, సెప్టెంబర్ 9 : ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనం ఢీకొనడంతో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. పిట్లంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం.. పిట్లం గ్రామానికి చెందిన ప్రశాంత్ ద్విచక్ర వాహనంపై బాన్సువాడ వైపు వెళ్తుండగా బాన్సువాడ డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సు పిట్లం బస్టాండ్‌కు వస్తుండగా ప్రమాదం జరిగింది. ప్రమాదంలో ప్రశాంత్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం పిట్లం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం అంబులెన్స్‌లో హైదరాబాద్‌కు తరలిస్తునట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

కామారెడ్డి, సెప్టెంబర్ 9 : పంట రుణాలు రెన్యువల్ విషయంలో అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. సోమవారం తన కార్యాలయ చాంబర్‌లో బ్యాంకర్లు, వ్యవసాయ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని బ్యాంకుల్లో ఏమేరకు వ్యవసాయ రుణాలు రెన్యువల్ అయ్యాయి, ఎంత మంది రుణాలు రెన్యువల్ కాకుండా ఉన్నాయనే విషయాలపై సమీక్షించారు. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, డీసీసీబీ బ్యాంకుల రెన్యువల్ శాతం మరింతగా పెంచాలని బ్యాకర్లను కలెక్టర్ ఆదేశించారు. రుణ మాఫీ జరిగిన రైతుల వ్యవసాయ రుణాల రెన్యువల్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 83 శాతం, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ 81 శాతం, కెనరా బ్యాంక్ 70 శాతం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 40 శాతం, డీసీసీబీ 39 శాతం మాత్రమే అభివృద్ధి సాధించామని పేర్కొన్నారు. జిల్లా, మండల వ్యవసాయాధికారులు, విస్తరణ అధికారులు పంట రుణాల రెన్యువల్ విషయమై బ్యాంక్ బ్రాంచీల వారీగా రైతులను ప్రోత్సహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి తిరుమల ప్రసాద్, ఎల్‌డీఎం రవికాంత్, ఎస్బీఐ ఏజీఎం చంద్రశేఖర్, డీఎం శాండిల్య, డీసీసీబీ డీజీఎం సుమమాల, అధికారులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జనహిత గణేశ్ వద్ద కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కలెక్టర్‌ను కలిసిన డీపీఆర్వో..

కలెక్టర్‌ను డీపీఆర్‌వో భీమ్‌కుమార్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇక్కడ ఇంత వరకు సిద్దిపేట డీపీఆర్వో రవికుమార్ ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహించేవారు. ఆయన స్థానంలో భీమ్ కుమార్ హైదరాబాద్ ఐఎంపీఆర్ స్పెషల్ కమిషనర్ కార్యాలయంలో పనిచేసి బదిలీపై ఇక్కడికి వచ్చారు.

నూతన సివిల్ సప్లై జిల్లా మేనేజర్ రాజేందర్..

కామారెడ్డి జిల్లా సివిల్ సప్లై జిల్లా మేనేజర్‌గా రాజేందర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మేడ్చల్ సివిల్ సప్లై జిల్లా మేనేజర్‌గా పనిచేసిన ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

పార్కింగ్ కోసం స్థల పరిశీలన

స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు

నిజాంసాగర్, సెప్టెంబర్ 9 : మండల కేంద్రంలోని ప్రాజెక్టు వద్దకు వచ్చే పర్యాటకులు వాహనాలను పార్క్ చేసుకునేందుకు సోమవారం నాయకులు స్థలాన్ని పరిశీలించారు. మాజీ జడ్పీటీసీ జయ ప్రదీప్, కాంగ్రెస్ పార్టీ నిజాంసాగర్ మండల అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ స్థలాన్ని పరిశీలించి ఉన్నతాధికారులతో మాట్లాడారు. పార్కింగ్ కోసం స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గంగాధర్, ఏపీవో శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులు ప్రారంభం

నాగిరెడ్డిపేట, సెప్టెంబర్ 7: మండలంలోని పోచారం గ్రామంలో రహదారి విస్తరణ పనుల్లో భాగంగా డ్రైనేజీ పనులు కొనసాగుతున్నాయి. నెల రోజులుగా గ్రామంలో చెట్లు, పాత డ్రైనేజీలను తొలగించారు. రోడ్డు వెడల్పు పనులు చేపట్టారు. రోడ్డుకు ఇరుపక్కలా పాత విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్త వాటిని బిగించారు. ప్రస్తుతం డ్రైనేజీలు నిర్మిస్తూ.. వాటిపై పైకప్పులు వేస్తుండడంతో.. పనులు వేగంగా కొనసాగుతున్నాయి.

కొనసాగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులు

మండపాల వద్ద అన్నదానం

బీబీపేట్, సెప్టెంబర్ 9 : బీబీపేటతోపాటు మాందాపూర్, మల్కాపూర్, యాడారం, జనగామ, తుజాల్‌పూర్, ఇస్సానగర్, ఉప్పర్‌పల్లి తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసి వినాయక మండపాల వద్ద నిర్వాహకులు సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండపాల నిర్వాహకులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఒకరిపై కేసు నమోదు

వివరాలు సేకరిస్తున్న ఎస్సై ఆంజనేయులు

గాంధారి, సెప్టెంబర్ 9 : వృద్ధురాలిని హత్యచేయడానికి ప్రయత్నించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు గాంధారి ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పొతంగల్ కలాన్ గ్రామానికి చెందిన గైని భూమవ్వ అనే వృద్ధురాలికి, అదే గ్రామానికి చెందిన అంజని విఠల్ అనే వ్యక్తి మాయ మాటలు చెప్పి, వృద్ధురాలిని అతడి ఇంటికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. వృద్ధురాలి వద్ద ఉన్న వెయ్యి రూపాయలు తీసుకున్నాడు. ఆమె మెడలో ఉన్న బంగారంపై కన్నేసిన విఠల్, వృద్ధురాలి మెడకు తాడును బిగించి హత్య చేయడానికి ప్రయత్నించాడు. దీంతో ఆమె అరవడంతో చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకొని వృద్ధురాలిని కాపాడారు. వెంటనే ఆమెను దవాఖాకు తరలించారు. వృద్ధురాలు భూమవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★అనఘా షాపింగ్‌మాల్‌లో పనిచేయుటకు సూపర్‌వైజర్స్ (M/F), అర్హత (డిగ్రీ) సాలరీ 15,000/- Month మరియు అనుభవం గల ఎలక్ట్రీషన్ (డిప్లొమ ఎలక్ట్రీషన్) సాలరీ 15,000/- Month కావలెను. ఆసక్తిగలవారు వెంటనే ఐడి ప్రూఫ్, ఫోటో, స్టడీ ర్టిఫికెట్‌తో నేరుగా సంప్రదించగలరు.
NTZ-340382

CHANGE OF NAME
★I, KATKOJUA RAMESH R/o. H.No. 2-36/1A, Basheerabad, Kammarpally, Dist. Nizamabad. I have changed my surname/ Name as KATKOJWALA RAMESH
NTZ-340384

CHANGE OF NAME
★I, MOCCHE VENNELA W/o. LOKKIDI RAJESHWAR R/o. H.No.1-89/3, Seethaipet, Dharpally, Nizamabad. T.S. Change my new name as LOKKIDI SAATHVIKA W/o. LOKKIDI RAJESHWAR
NTZ-324500

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
" పేరు మార్పిడి " ప్రకటన
4 లైన్లకు 250/-
GST వర్తించును

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331762

పాసపోర్ట్ పోయినది
నేను DHANDUGULU SRINIVAS S/o. DHANDUGULU VENKANNA వయస్సు: 50 సంగరాలు, ఇ.నెం.4-56/2, గ్రాగవద్యాట్ మంగ మోర్తాడ్ జిగ నిజామాబాద్, తెలంగాణ నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం.K9730932 గలది తేది: 02-08-2024 రోజున వద్యాట్ గ్రామం నుండి కరీంనగర్‌కి నా యొక్క బైక్ మీద వెళ్తుండగా మార్గమధ్యలో ఎక్కడో పడిపోయినది. దొరికినవారు సంప్రదించు సెల్:9848317990

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రధానోపాధ్యాయులతో సమావేశం

మాట్లాడుతున్న ఎంఈవో యోసెఫ్

రామారెడ్డి, సెప్టెంబర్ 9 : మండల కేంద్రంలోని మండల పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి యోసెఫ్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులతో సోమవారం సమావేశం నిర్వహించారు. వారికి ఈ విద్యా సంవత్సరం చేపట్టే పలు అంశాలపై దిశా నిర్దేశం, పాఠశాలలోని మౌలిక వసతులు తదితర అంశాలపై సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి ఆనంద్ రావు, గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ ఆనంద్, బాలికల పాఠశాల హెడ్ మాస్టర్ సీఆర్‌పీలు మహ్మద్, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వంలో మొదటి స్థానంలో నిలవాలి

కామారెడ్డి, సెప్టెంబర్ 9 : బీజేపీ సభ్యత్వ నమోదులో రాష్ట్రంలో కామారెడ్డి మొదటి స్థానంలో నిలవాలని ఆదిలాబాద్ ఎంపీ నగేశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీపాటిల్, బీజేపీ సీనియర్ నాయకులు మురళీధర్ గౌడ్, రంజిత్ మోహన్ పాల్గొన్నారు.

వర్షాలకు కూలిన ఇండ్ల పరిశీలన

సుల్తాన్‌నగర్ గ్రామంలో కూలిన ఇంటిని పరిశీలిస్తున్న తహసీల్దార్ భిక్షపతి

నిజాంసాగర్, సెప్టెంబర్ 9 : మండలంలోని సుల్తాన్‌నగర్ గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పాత ఇల్లు కూలిపోయింది. ఇంటిలోని వ్యక్తులను పునరావస కేంద్రానికి తరలించారు. సోమవారం ఆ ఇంటిని తహసీల్దార్ భిక్షపతి పరిశీలించారు. ఆయన వెంట ఆర్ఐ అంజయ్య, పంచాయతీ కార్యదర్శి రవి రాథోడ్, గ్రామస్తులు ఉన్నారు.

21 ఇండ్లకు పాక్షికంగా నష్టం

నాగిరెడ్డిపేట, సెప్టెంబర్ 9: మండలంలో కురిసిన భారీ వర్షాలకు 21 ఇడ్లకు పాక్షికంగా నష్టం వాటిల్లినట్లు తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. మండలంలో 62 ఇండ్లు కూలిపోయినట్లు ఫిర్యాదు వచ్చాయన్నారు. అందులో 21 ఇడ్లను పరిశీలించడం పూర్తయినట్లు చెప్పారు. మరో 41 గృహాలను ఆర్ఐ క్షేత్రస్థాయిలో పరిశీలన చేపడతామన్నా రు. నష్టపోయిన గృహాలకు రూ.6,500 నష్ట పరిహారం అందిస్తామని చెప్పారు.

పంటలను పరిశీలించిన ఏడీఏ

నాగిరెడ్డిపేట, సెప్టెంబర్ 9: మండలంలోని మంజీరా పరీవాహక ప్రాంతంలో ఉన్న చీనూర్, వాడీ, నాగిరెడ్డిపేట శివారులోని పంటలను ఏడీఏ ప్రసన్నలక్ష్మి సోమవారం పరిశీలించారు. సింగూర్‌జలాలు, నిజాంసాగర్ బ్యాక్‌వాటర్ కారణంలో కొద్దిమేర పంటలు మునిగినట్లు చెప్పారు. దీంతో నిజాంసాగర్ ప్రాజెక్టు ఏఈ శివప్రసాద్‌కు ఫోన్‌ద్వారా విషయం తెలుపగా.. గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదలినట్లు చెప్పారు. దీంతో నీరు తగ్గుముఖం పట్టిందన్నారు. పంటలకు ఎలాంటి నష్టమూ జరగలేదని ఆమె తెలిపారు. భారీగా కురిసిన వర్షాలతో పంటలకు ఉధృతంగా తెగులు వ్యాపిస్తున్నాయన్నారు.

చిరుపొట్టదశలో వరి పంట ఉందన్నారు. ఎండాకు తెగులు ఎక్కువగా ఉందన్నారు. నివారణ కోసం హైడ్రాక్సైడ్ 400 గ్రాములు, స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ 60 గ్రాములను ఎకరానికి పిచికారీ చేయాలన్నారు. తెగులు లక్షణాలు తొలి దశలో ఉంటే నత్రజని ఎరువును వాడడం తగ్గించాలి, ఆఖరి దశలో పోటాష్ ఎరువును వేయాలన్నారు. వర్షాలు పూర్తిగా తగ్గిన తరువాతే ఎరువులను వాడితే.. పంట ఆరోగ్యంగా పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏవో హరివెంకట ప్రసాద్ తదితరులు ఉన్నారు.

చీనూర్ మంజీరా పరీవాహక ప్రాంతంలో పంటలను పరిశీలిస్తున్న ఏడీఏ ప్రసన్న లక్ష్మి